# Yogulu Sagina Marga Midi (lead,follow)

Singer: Vijaya Vipanchi

## TELUGU

యోగులు సాగిన మార్గమిది
లోకములేలిన దుర్గమిది
శాశ్వత శాంతుల స్వర్గమిది
భగవాధ్వజ ఛాయలలో మాయని భరతావని దిగ్విజయమిది

రాయికి రప్పకి చెట్టుకి చేమకి చరాచారమ్ములకన్నిటికీ
నతమస్తకమౌ నతులు సలుపు పరమోన్నతమౌ ఘన సంస్కృతిది
వినయము విద్యాభూషణమనుకొను విమల మనస్కుల వీడు ఇది
దురహంకారము దరి చేరని మహనీయ జీవనుల మార్గమిది || యోగులు ||

సరళ జీవనము విరల చింతనము అవిరళ సరళి గణించినది
ఆద్యంతములకు అటు నిటు నిలచిన ఆనందము పరికించినది
గీతా జ్యోతిని ఒసగి చేతముల చేయూతగా నడిపించినది
అజ్ఞానమునకు అందని ద్రష్టలు కాంచిన కాంచన స్వప్నమిది || యోగులు ||

కాలుడు రేపిన చీకటి ధూళి రక్కసి మూకల కర్కశ కేళి
విసరిన వికృత విష వలయమ్మున విస్మృతి పొందిన విభవమిది
పండిన పాపము పండగ కేశవుడవతరించు సంకేతమిది
హాలాహలమును హరాయించుకొను అమృత హృదయుల స్వర్గమిది || యోగులు ||

Generated by Vijayavipanchi